మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 28 జనవరి 2024 పేజీలు 8




## మహబూబ్‌నగర్ మున్సిపల్‌లో..

# నెగ్గిన అవిశ్వాసం

- చైర్మన్, వైస్ చైర్మన్లను గద్దె దింపిన కౌన్సిలర్లు
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు షాక్ ఇచ్చిన టిఆర్‌యస్
- ప్రజల మేలు కోసమే మార్పు : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలలలోపే ఆ పార్టీకి చెందిన పాలకులను గద్దదింపె ప్రక్రియలో కాంగ్రెస్ విజయం సాధించింది. అవిశ్వాస తీర్మాణాల పేరిట ప్రత్యేక సమావేశం నిర్వహించి గత పాలకులను పదవులనుండి ఊడబెరికింది. మహబూబ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్‌లో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రవి నాయక్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో చైర్మన్, వైస్ చైర్మన్లు కెసి నర్సింహులు, తాటి గణేష్‌లపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టారు. మొత్తం కౌన్సిల్‌లో 49 మంది సభ్యులు ఉండగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎక్స్ అఫీషల్ సభ్యుడుగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో రెండు శిబిరాలుగా విడిపోయిన కాంగ్రెస్ టిఆర్‌యస్ కౌన్సిలర్లు నేరుగా మున్సిపల్ కార్యాలయంలోకి చేరుకొని ఓటింగ్‌లో పాల్గొన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్లకు వ్యతిరేకంగా ఆవిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టగా ఇందుకు దాదాపు 36 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. కాంగ్రెస్, బిఆర్‌యస్, యంఐయం, బిజెపి పార్టీలకు చెందిన కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణానికి హాజరయ్యారు. అవిశ్వాసం ప్రవేశపెట్టిన సందర్భంలో పెద్ద సంఖ్యలో కౌన్సిలర్లు చేతులు ఎత్తడంతో చైర్మన్, వైస్ చైర్మన్లు తమ పదవులను కోల్పోవలసి వచ్చింది. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన అవిశ్వస తీర్మాణం నెగ్గడంతో కొత్త చైర్మన్‌గా కౌన్సిలర్ ఆనంద్ గౌడ్ పేరు ప్రముఖంగా తెరపైకి వచ్చింది. ఆనంద్ గౌడే చైర్మన్ అంటు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. టిఆర్‌యస్ కౌన్సిలర్లకు ఆ పార్టీ విప్ జారీచేసిన కొంత మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకాకపో వడం, చాలామంది కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటింగ్‌లో పాల్గొనడంతో ఆవిశ్వాసం నెగ్గింది.

### ప్రజలకు మేలు చేసేందుకే ఆవిశ్వాసం : ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ పట్టణ ప్రజలకు మరింతమేలు చేకురేందుకు వీలుగా కౌన్సిలర్లు మున్సిపాల్టీలో అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టారని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ సమావేశపు హాలులో కౌన్సిలర్లతో జరిగిన అవిశ్వాస తీర్మానం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మున్సిపల్ ప్రాంగణంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైస్ చైర్మన్‌లను కీలుబొమ్మల గా చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం కాకుండా ప్రజా సమస్యల విశ్వవించారని ఆరోపించారు. నాలుగేళ్లుగా కౌన్సిల్లో ప్రజా సమస్యలపై ఎలాంటి చర్చ చేయకుండానే కౌన్సిల్ను నీరుగార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వాడు మెంబర్లకు కనీస గౌరవం లేకుండా ఒంటెద్దు పోకడతో పనిచేశారని తెలిపారు. ఫోరం లేకుండా డబ్బులకు ప్రలోభ పెట్టిన కౌన్సిలర్లు ముందుకు వచ్చి అవిశ్వాస తీర్మానంలో నెగ్గారన్నారు. రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ సూచనలను బట్టి త్వరలోనే చైర్మన్ వైస్ చైర్మన్ లఎన్నిక జరుగుతుందన్నారు. మహబూబ్ నార్ పట్టణ అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి అధిక నిధులు తీసుకువస్తామని, కౌన్సర్లంతా ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రజల కోసం నిలబడి పనిచేయాలని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

## విద్యార్థినిలు అన్ని రంగాల్లోనూ స్ఫూర్తిగా నిలవాలి

- సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రజిని



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** విద్యార్థినిలు విద్యతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించి స్ఫూర్తిగా నిలవాలని సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రజిని అన్నారు. శనివారం వనపర్తి పట్టణ కేంద్రంలోని నాగవరం సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు జాతీయ కుటుంబ అక్షరాస్యత దినం పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు చట్టాల పైన అవగాహన పెంచుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు న్యాయవ్యవస్థ బలోపేతంతోనే ఆధునిక సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. మహిళలకు పుట్టుకతోనే కుటుంబంలో ఆస్తిపై హక్కు ఉంటుందని అన్నారు. ఆస్తి హక్కు యొక్క చట్టాన్ని వినియోగించుకోవాలని అన్నారు. బాలికల్లో అక్షరాస్యత శాతం పెంపొందితే వారు ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉందన్నారు. మహిళా సమస్యలపరిష్కారానికి సఖి కేంద్రాలు ఉపయోగపడుతున్నాయని వీడి సేవలను వినియోగించుకోవాలన్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వాలు ఎన్నో వస్తువులు కల్పిస్తున్నాయని అన్నారు. మహిళా హక్కుల సాధనకు ఎన్నో

మిగతా 2లో

## యువతకు, ప్రభుత్వానికి సమన్వయకర్తగా వ్యవహరిస్తా

- పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్ యూఐ కీలకపాత్ర
- ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్




**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్సీ పదవితో తనపై మరింత బాధ్యత పెరిగిందని, యువతకు, ప్రభుత్వానికి మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తానని ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన 'మాట్లాడారు. రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దేశ చరిత్రలో 31 ఏళ్ల చిన్న వయస్సులో తనకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర ఎమ్మెల్యేలు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్న. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్ యూ ఐ ను సన్నద్ధం చేయడానికి మహబూబ్నగర్ నుంచే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్ యూ ఐ నాయకులు ప్రతి ఓటరు వద్దకు వెళ్లి కాంగ్రెస్

మిగతా 2లో

## ఐదేళ్లలో రాష్ట్రాన్ని

# అగ్రగామిగా నిలుపుతాం

- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి
- రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికై అన్ని జిల్లాలో పర్యటన
- జిల్లా ఇంచార్జి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ



**గద్వాల మేజర్ న్యూస్ :** ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తు ఐదేళ్లలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదని ఉమ్మడి జిల్లా ఇంచార్జి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ అన్నారు. శనివారము సాయంత్రం గద్వాల్ జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి సమీపంలో 300 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ ,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లతో కలిసి పరిశీలించి, మంత్రి మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విదంగా ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జోగులాంబ తల్లి ఆశీస్సులతో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్నీ గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు సంక్షేమ పతకాలను అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి పెద్దపీఠ వేస్తుందని, అన్నీ గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్యక్షతన రాష్ట్ర వ్యాప్యంగా అన్నీ గ్రామాలను అభివృద్ధిని చేసేందుకు

మిగతా 2లో

## విద్యార్థినిలు అన్ని రంగాల్లోనూ స్ఫూర్తిగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

చట్టాలు ఉన్నాయని వాటి పట్ల అవగాహన పెంచుకొని మహిళలకు విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. వరకట్న నిషేధ చట్టం బాలవిహాల గురించి మహిళ గృహహింస నిరోధక చట్టం ,న్యాయస్థానం ద్వారా లోక్ ఆదాల త్ ఉచిత న్యాయ సహాయం తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య, సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ కృష్ణయ్య, న్యాయవాది నరేంద్రబాబు, ప్రధాన ఆచార్యులు అరుణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న అధ్యాపకులు విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువతకు, ప్రభుత్వానికి సమన్వయకర్తగా వ్యవహరిస్తా

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధాంతాలు, కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. ప్రతి యువకుడిని చైతన్య పరిచి ప్రతి పార్లమెంట్ నుంచి లక్షమెజార్టీకి తక్కువగా కాకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందామని అన్నారు. ముఖ్యంగా మహబూబ్నగర్ పార్లమెంట్ స్థానానికి ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా అత్యధిక సమయం కేటాయించి వంశీచంద్‌రెడ్డి గెలుపులో కీలకపాత్ర పోషిస్తుంద న్నారు. సమావేశంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జిల్లా మీడియా సెల్ సీజే బెనహర్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేశ్, నాయకులు లలిత్ యాదవ్, కృష్ణవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రగామిగా నిలుపుతాం

(మొదటి పేజీ తరువాయి)



సంక్షేమ పథకాలు అర్హులందరికి అందజేస్తామని అన్నారు. ఇందుకోసం ప్రతి జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలలో ప్రజలను కలుస్తు మందుకు వెళతామన్నారు. అయిదేళ్లల్లో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్, అపూర్వ చౌహాన్, ఆర్ డి ఓ చంద్రకళ తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌చే అవార్డులు అందుకున్న ఉత్తమ ఉద్యోగులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** తమ ఇది నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన మండల ఉద్యోగులకు ఉత్తమ అవార్డు లకు ఎంపికగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన మండల మహిళా సమాఖ్య ఏపీఎం విష్ణు చారి, మండల ప్రజా పరిషత్ లో సూపర్ డెంట్ గా విధులు నిర్వహిస్తున్న మోసిన్, కంప్యూటర్ ఆపరేటర్ గా సేవలందిస్తున్న రఘు లు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు గాను ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడం సంతోషాన్ని ఇచ్చిందని ఉత్తమ అవార్డులు అందుకున్న ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేశారు . ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైనందుకుగాను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎం పి ఓ అనిల్ కుమార్ లు ఉత్తమ ఉద్యోగుల అవార్డును అందుకుంటున్న వారిని శాలువా లతో సత్కరించారు. మండల మహిళా సమైక్య ఏపీఎం విష్ణు చారి ఉత్తమ ఉద్యోగి గా అవార్డు అందు కోవడం పై సీసీలు, వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.మండలప్రజా పరిషత్ లో సూపర్ డెంట్ గా సేవలందించిన మోహసీన్, కంప్యూటర్ ఆపరేటర్ ఆపరేటర్ రఘు లను తోటి ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారులందరు సమిష్టి బాధ్యత వహించి పనిచేయాలి

**- ఉమ్మడి జిల్లా ఇంచార్జి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ**



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజా అభివృద్ధికి పారదర్శకంగా ప్రజా అకాంక్షలకు అనుగుణంగా జిల్లా అధికారులందరు సమిష్టి బాధ్యత వహించి పనిచేయాలని ఉమ్మడి జిల్లా ఇంచార్జి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ అన్నారు. శనివారం ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఆరోగ్య, విద్యా, నీటి పారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ, ఆరోగ్య, విద్యా, నీటి పారుదల, రెవెన్యూ శాఖలపై దృష్టి పెట్టాలన్నారు . ప్రతి మండలం, ప్రతి గ్రామంలో సంబంధించి ప్రభుత్వ వక్ఫ్ భూములకు సంబంధించి రికార్డు ఉండాలన్నారు. ప్రభుత్వ భూములకు ఒరిజినల్ భూరికార్డులు ఉండాలన్నారు. జిల్లా వైద్య అధికారులతో జిల్లాకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని నాలుగు ప్రాజెక్ట్ లకు సంబంధించిన వివరాలు ఈఈ ని అడిగి తెల్సుకున్నారు గత మూడు సంవత్సరాలలో ఎన్ని ఎకరాలకు నీరు అందించారని అడిగి తెలుసుకున్నారు. గట్టు ఇరిగేషన్, జూరాల ప్రాజెక్ట్, రాజోలి, నెట్టంపాడు నాల్గు ప్రాజెక్ట్ లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ తయారు చేయాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. విద్య, విద్యుత్ కు సంబంధించిన అధికారులతో వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవలన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్, జిల్లా జెడ్పి చైర్మెన్ సరిత, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్ రెడ్డి, ఎమెల్యే విజయుడు, అదనపు కలెక్టర్ లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు ఆర్ డి ఓ చంద్ర కళ , జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యావత్ బంజారాజాతి సాహిత్య కోవిదుడు కేతావత్ సొంలాల్

**- పద్మశ్రీ అవార్డు వరించడం బంజారా జాతికి గర్వకారణం - జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చందునాయక్**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** బంజారా జాతి ముద్దుబిడ్డ బంజారా జాతి సాహిత్య కోవిదుడు కేతావత్ సొంలాల్ నాయక్ కు పద్మశ్రీ అవార్డు వరించడం యావత్ బంజారా సమాజానికి గర్వకారణమని టియూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కమిటీ సభ్యులు చందునాయక్ అన్నారు. శనివారం హైదరాబాదులో పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన కేతావత్ సొంలాల్ నాయక్ దంపతులను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆకుతోటభావి తండాకు చెందిన కేతావత్ సొంలాల్ నాయక్ భగవద్గీతలోని 701 శ్లోకాలను తెలుగులిపిలో బంజారా భాషలో అనువదించినందుకుగాను కేంద్రప్రభుత్వం సాహిత్య విభాగంలో భారతదేశంలోనే గర్వించదగ్గ అత్యున్నత స్థాయి పురస్కారం అయినటువంటి పద్మశ్రీ అవార్డుకి ఎంపిక కావడం యావత్ బంజారా జాతి హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. సొంలాల్ నాయక్ రచించిన భగవద్గీత అనువాదాన్ని టీటీడీ 2014లో ప్రచురించిందని, భగవద్గీత శ్లోకాలు బంజారాలకు సులభంగా అర్థం కావాలనే ఉద్దేశంతో భగవద్గీత శ్లోకాలను బంజారా భాషలోకి అనువదించారని తెలిపారు. అదేవిధంగా బంజారా భాషలో తలపు 200లకు పైగా పాటలను రాశారని తెలిపారు. సోమ్లాల్ పద్మశ్రీ ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆయనతోపాటు బంజారా కళాకారు లు బిక్షునాయక్, నాగేందర్ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు .శనివారం కురుమూర్తి గ్రామంలో ఐమాక్స్ లైట్ల ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పాలన అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ,బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అన్ని రంగాలలో ముందుంటుందని ఆయన తెలిపారు .కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం కవిత రవీందర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పలమర్రి నరేందర్ రెడ్డి అప్పంపల్లి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి కురుమూర్తి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ విజయ సారథి రెడ్డి మండల కోఆప్షన్ మహమూద్ మాజీ కోఆప్షన్ సభ్యులు జి జి పౌలు మండల కాంగ్రెస్ నాయకులు కథలప్ప సురేష్ భాస్కర్ గౌడ్ కృష్ణయ్య గూడూరు శేఖర్ ఎస్ ఆర్ శ్యామ్ సన్ ఖాజ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్దంగా చదివి మంచి ఫలితాలు సాధించలి





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** విద్యార్థులు ప్రణాళిక బంధం చదివితే పదో తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆస్కారం ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని లోకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు అనంతరం పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను వివిధ ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఇప్పటినుంచి ఏకాగ్రత చదివితే తమ అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు మంచి ఫలితాలు సాధించి రాష్ట్రంలో జిల్లాలను నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా చూడాలన్నారు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ తయారు చేశామని కావున పదవ తరగతి విద్యార్థులు వీటిని శ్రద్ధగా అవగాహన పెంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సీఎంఓ.బాలు యాదవ్ హెచ్ఎం బాలరాం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 50 పడకల ఆసుపత్రిగా కొనసాగించాలి

## - వివేకనంద యూత్ అధ్యక్షులు రజిని బాబు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ లోని ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకల ఆసుపత్రిగా కొనసాగించాలని శనివారం రోజు అల్లంపూర్ ఆలయాలకు వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను అల్లంపూర్ వివేకానంద యూత్ అధ్యక్షుడు రజిని బాబు వినతిపత్రం అందజేశారు. గతంలో ఉన్న ప్రభుత్వం నిర్లక్ష్యంతో అల్లంపూర్ కు మంజూరైన వంద పడకల ఆసుపత్రిని అప్పటి ఎమ్మెల్యే తన స్వాలంబన కొరకు అల్లంపూర్ లో ఏర్పాటు చేయకుండా అల్లంపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసి అల్లంపూర్ ప్రజలకు తీరని అన్యాయం చేశారని మంత్రికి తెలిపారు. వంద పడకల ఆసుపత్రి అలంపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసినచో అల్లంపూర్ లో ఉన్న 50 పడకల ఆసుపత్రిని 75 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తామని అల్లంపూర్ ప్రజలను నమ్మించి అప్పటి ఎమ్మెల్యే మోసం చేశారని తెలిపారు. ప్రస్తుతం అల్లంపూర్ లోనే ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకల ఆసుపత్రి గాని కొనసాగించాలని ఈ ఆస్పత్రిలో మంచి మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు వైద్యానికి చాలా ఇబ్బంది పడుతున్నారని మెరుగైన వైద్యం ప్రజలకు అందించే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో 25 వ వార్డుకు చెందిన విద్యార్థి ఆసియా సంబ్రిన్ ప్రమాదశాత్తు రెండో అంతస్తు నుండి కిందపడడంతో కాలు ఫ్యాక్చర్ అయ్యింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గాయపడిన విద్యార్థికి ప్రభుత్వం తరపునుండి మెరుగైన వైద్యం అందించి, వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. జిల్లా కేంద్రంలోని 25వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ గాయపడిన విద్యార్థికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందించిన వారిలో నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ , మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, 25 వ వార్డు అధ్యక్షులు రఘు యాదవ్, జయనందు, ఆదిత్య,వినయ్, లతీఫ్, అస్లాం,శశాంక్ సాగర్, అఖిల్, ఉదయ్,తదితరులు ఉన్నారు.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - సమగ్ర శిక్ష క్వాలిటి కో ఆర్డినేటర్ ఎండి షర్ఫుద్దీన్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచే విధంగా విద్యార్థులకు విద్యాబోధన చేయాలని జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ ఎండి షర్ఫుద్దీన్ అన్నారు. శనివారం అమ్రాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి 10 వ తరగతి సంబంధిత పాఠ్యాంశాల పూర్తి, ప్రత్యేక తరగతులు, హాజరు శాతం, అభ్యాస దీపికల తర్ఫీదు, నిర్వహణ అంశాలను పరిశీలించారు. సమ్మేటివ్ అసైన్మెంట్ జవాబు పత్రాలు, వారికి వచ్చిన మార్కులను పరిశీలించి విద్యార్థులు మరింత ఎక్కువగా మార్కులు సాధించేలా, సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా పద్ధతుల వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. 10 వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి గణితంలో ప్రశ్నలు ఇచ్చి పరిష్కరించాలని చెప్పడంతో పాటు కొన్ని ప్రశ్నలను స్వయంగా పరిష్కరించి చేసి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉదయమే 10 వ తరగతి ప్రత్యేక తరగతులకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. కేజీబీవీ పదర పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం, విద్యార్థులు అందరూ 10 జి.పి.ఎ సాధించేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి, ఎండి షర్ఫుద్దీన్, జెండర్ కోఆర్డినేటర్ సూర్య చైతన్య, మండల విద్యాధికారి బాలకిషన్, సిఆర్పి స్వరూప, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈనెల 30 నుంచి జములమ్మ పున ప్రతిష్ట వేడుకలు

## - ఫిబ్రవరి 02న అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన





**మక్తల్,రూరల్ మేజర్న్యూస్:** మఖ్తల్ పట్టణ ప్రజలకు ఆరాధ్య దైవం అయిన జములమ్మ ఆలయ పునర్నిర్మాణం పూర్తి కావడంతో ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 02వ తేదీ వరకు నూతన జములమ్మ ఆలయం, విగ్రహ పునప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మనసాని వెంకటేష్, సరళాదేవి దంపతులు తెలిపారు. కీ.శే. మనసాని రత్నమ్మ నరసింహ గుప్తా జ్ఞాపకార్థం నూ ఆలయ పనులు దిగ్విజయంగా పూర్తి చేసి, అమ్మవారి ఆశీస్సులతో వేడుకలకు ముస్తాబు చేస్తున్నామని అన్నారు. ఈనెల 30వ తేదీన వాసవీ ఆలయం నుంచి జములమ్మ విగ్రహాన్ని శోభాయాత్ర గా తీసుకెళ్తామని, 31వ తేదీన గోపూజ, జలాధివాసం, ఫిబ్రవరి 01వ తేదీన ధాన్యాదివాసం, శయ్యాదివాసం, ఫిబ్రవరి 02వ తేదీన జములమ్మ యంత్రం, విగ్రహ పునప్రతిష్టాపన, అనంతరం మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ ఉంటాయని, మఖ్తల్ పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోటివేషన్ క్లాసెస్

## - తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి, 10 వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మోటివేషన్ స్పీకర్గా విజేత వెంకట్ రెడ్డి పాఠశాలకు వచ్చారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని చదివిన దానిని, గుర్తించుకోని, వార్షిక పరీక్షలు చక్కగా రాసి మంచి గ్రేడును సాధించి పాఠశాల పేరు నిలబెట్టాలని,మీరు కష్టపడి చదివితే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు విజేత వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వార్షిక పరీక్షల్లో 10/10 గ్రేడ్ ను సాధించిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు ఇస్తానని వెంకట్ రెడ్డి చెప్పారు. అనంతరం మోటివేషన్ స్పీకర్ వెంకట్ రెడ్డిని శాలువతో సన్మానించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్, ఉపాధ్యాయులు పి సునీత, దత్త ప్రసాద్, అనిల్ కుమార్, ఎల్లప్ప రామచంద్రయ్య, సోమ్నాథ్, ఆతిక్ ఫాతిమా, కే సునీత, శ్యాంప్రసాద్, రవికుమార్, స్వామి, అంజన్నమ్మ, రమాదేవి, జగ్గు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృత్తి తన దైవంగా విధులు నిర్వహించే జూనియర్ అసిస్టెంట్ ఏ నారాయణ

## - కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న జూనియర్ అసిస్టెంట్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** వీధి పట్ల ఎంతో శ్రద్ధతో తన వృత్తి దైవంగా భావించి విధులు నిర్వహించే నారాయణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న అల్లంపూర్ మున్సిపాలిటీలోని జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఏ నారాయణ శుక్రవారం రోజు రిపబ్లిక్ డే సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకొని అందరి మన్ననాలు పొందారు. గత కొన్ని సంవత్సరాలుగా జోగులాంబ గద్వాల జిల్లాలోని అల్లంపూర్ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఏ నారాయణ ప్రజలకు మున్సిపాలిటీలోని ఎలాంటి చిన్న సమస్య వచ్చినా వెంటనే తన వంతుగా పరిష్కారం అయ్యే విధంగా సంబంధిత మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించే అధికారిగా అందరి ఆదరాభిమానాలు పొందిన వ్యక్తి నారాయణ జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసపంత్రం అందుకోవడం అల్లంపూర్ మున్సిపాలిటీకి ఎంతో గర్వకారణం అని మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి కౌన్సిలర్లు ప్రజలు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి అధికారి అల్లంపూర్ మున్సిపాలిటీలోని అష్టాదశ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ఆశీస్సులు పొంది ప్రజలకు మంచి సేవలు అందిస్తూ అందరి ఆదరభిమానాలు పొందిన ఏ నారాయణ లాంటి అధికారి మున్సిపాలిటీలో విధులు నిర్వహించి ఉండడం అల్లంపూర్ మున్సిపాలిటీ ప్రజలకు ఎంతో గర్వకారణం అని తోటి సిబ్బంది మున్సిపాలిటీ పాలకమండలి అల్లంపూర్ ప్రజలు అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అల్లంపూర్ లో ఏ వార్డులోనైనా ప్రజలు చిన్న సమస్యను ఇలాంటి అధికారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే తన సమస్యగా గుర్తించి ఆ వార్డుకు వెళ్లి పరిష్కారం మార్గం చూపించే వ్యక్తిగా అందరి అభిమానాలు పొందిన జూనియర్ అసిస్టెంట్ ఏ నారాయణ అల్లంపూర్ ప్రజల తరపున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం గర్వించదగ్గ విషయమని ప్రజలు ఆయనను కొనియాడారు.

# హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులకు సన్మానం





**వనపర్తి, మేజర్ న్యూస్ :** సర్వీసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, ఎస్పీ రక్షితమూర్తి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న తహశీల్దార్ మురళి గౌడ్ ని, ఆర్ఐ రాధాకృష్ణని, కానిస్టేబుల్ మధు ని హనుమాన్ యూత్ సభ్యులు కాళ్ళ రాఘవేంద్ర, ఏం. గంగాధర్ యాదవ్, సిట్టి రాజుల శివ, మల్లేష్ , రాజు, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి వసంతపురం రాజు సన్మానించారు. భవిష్యత్తులో ప్రజా సేవలో తరించి సర్వీసులో ఉత్తమ స్థానాలకు చేరుకొని మరెన్నో పథకాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## వాల్మీకి రామాయణంలో ఘనంగా మండల పూజలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని బోయ పల్లి నవపేట్ రోడ్డులోని కొత్త గంజి వద్ద ఉన్న వాల్మీకి రామాల యంలో ఆలయ కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా మండల పూజా కార్యక్రమం నిర్వ హించారు. ఉదయం 7:30 నుండి గణపతి పూజ మండపారాధన, ఉత్సవ విగ్రహాలకి ప్రాణ ప్రతిష్ట, మండలా భిషేకం అలంకరణ, శివపార్వతుల కళ్యాణం పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యుగేందర్ నాయుడు మాట్లాడుతూ వాల్మీకి రామాలయంలో ప్రతిష్టించిన శివలింగం, నంది, వినాయక, కుమారస్వామి నేటికీ 41 రోజుల సందర్భంగా మండలపూజ కార్యక్రమాన్ని చేపట్టామనన్నారు ఘనంగా ఆలయ కమిటీ ప్రతినిధులు రామలక్ష్మణ్, మద్దిగట్ల కృష్ణ, బి శ్రీనివాస్, నర్సిములు, ఆంజనేయులు, కృష్ణ, నర్సింహా గణేశనగర్, కుల పెద్దలు ఫాల్గొనారు.

## దామరగిద్ద మొదటి మహిళా ఎస్.ఐగా ఎ.వసంతా



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల మొదటి నూతన మహిళ ఎస్.ఐ గా ఎ.వసంత నియమితులైయ్యారు ఈమె గతంలో నారాయణపెట్ డి.ఎస్.పి కార్యాలయంలో పనిచేశారు ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై శ్రీనివాసులు నారాయణ పెట విఆర్ కు బదిలీ అయ్యారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు గురుకులం విద్యార్థులు ఎంపిక



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ఈనెల 28నుండి 31 వరకు జోహార్ లాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యా విహార్. బోర్వాన్ .తస్లీకసర్వార్డ్. కర్గోనియా. జిల్లా మధ్యప్రదేశ్లో జరిగే 2వ జాతీయస్థాయి బాలబాలికల ఫాస్ట్ 5 నెట్ బాల్ పోటీలకు స్థానిక కొండాపూర్ కులంలో తొమ్మిదో తరగతి చదువుతున్న మహేష్‌లు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ రాజారాం తెలిపారు గత నెలలో నాగార్జునసాగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి నారాయణపేట జిల్లా జట్టుకు బంగారు పతకం సాధించడంలో కీలక భూమిక ప్రదర్శించి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు వీరు ఎంపిక పట్ల వైస్ ప్రిన్సిపల్ సురేష్ రావు నాగమణి హౌస్ మాస్టర్స్ పూజారి ఎల్లేష్ ఫిజికల్ డైరెక్టర్ కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం - స్వప్న కిషన్ రావు



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం కొరకై ఒక లక్ష రూపాయలు విరాళాన్ని, ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు అందజేసిన కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు. ఈ సందర్భంగా ఆలయ కేంద్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పుట్టపల్లి గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు, కిషన్ రావునీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, ఓబిసి అధ్యక్షులు పాపిగాని ఆంజనేయులు, వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, లైన్మెన్ నర్సింలు గార్లని ఘనంగా సాల్వతో సన్మానించారు. అదేవిధంగా కిషన్ రావు మాట్లాడుతూ మున్ముందు గ్రామ అభివృద్ధికి, ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని పుట్టపల్లి గ్రామస్తులకు తెలియజేశారు. పుట్టపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు, యాదవ రెడ్డి, అనంతరెడ్డి కొండన్న, శేఖర్, కృష్ణారెడ్డి, అజ్మీర్, జానకి రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వాడకంతో మానవాళికి ముప్పు

### - యువత చెడు ఆవాసాలకు వెళ్లవద్దు - ఎస్ఐ రామేశ్వర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాలతో మానవాళికి ముఖ్యంగా యువతకు ఎంతో నష్టం వాటిల్లుతుందని వాటికి దూరంగా ఉండాలని ఎస్సై రామేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యాసంస్థలో కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు ఆవాసాలకు, వ్యసనాలకు లోను కాకూడదని ముఖ్యంగా ప్రభుత్వం నిషేధించిన మత్తు పానీయాలు, గంజాయి లాంటి మాదక ద్రవ్యాల బారిన పడకూడదని సూచించారు ఇటీవల హైదరాబాదులో చాక్లెట్ల రూపంలో వచ్చిన మాదక ద్రవ్యాలపై విద్యార్థుల ఆరోగ్యాలకు జరిగిన హాని నీ ఉదాహరించారు. మండలంలో చుట్టుపక్కల ఏ గ్రామంలో అయినా ఇలాంటి మాదకద్రవ్యాల క్రయ, విక్రయ, వినియోగాలపై సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎల్ ఆర్ విద్యా సంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ ఎం ప్రకాష్ రెడ్డి, ఎస్ సందీప్ కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పాలెం విద్యాసంస్థల వజ్రోత్సవ వేడుకలు

### - అధిక సంఖ్యలో పాల్గొన్న పాలెంలో చదివిన పూర్వ విద్యార్థులు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోనిశ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాల మరియు తెలుగు ప్రాచ్య (ఓరియంటల్)కళాశాల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవాలు మొదటిరోజు శనివారం నాడు బిజీనేపల్లి మండల పరిధిలోని పాలెం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆడిటోరియం ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. శనివారం నాడు ఉదయం 8:30 గంటలకు శ్రీ విష్ణు సహస్ర పారాయణం సామూహికంగా అధ్యాపకులు కట్టా రవికుమార్ విద్యార్థులతో సామూహిక పఠనం నిర్వహించారు. పాలెం విద్యాసంస్థల విద్యార్థులు అధ్యాపకులచే సుబ్బయ్య విగ్రహానికి పూలఅలంకరణ చేశారు. పాఠశాల విద్యార్థులచే ప్రభాతభేరి శోభాయాత్ర ప్రధాన రోడ్డు నుండి దేవాలయ ఆడిటోరియం వరకు నిర్వహించారు. శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వర స్వామి దర్శనం ప్రత్యేక పూజలు చేశారు. అవధాని మద్దూరి రామమూర్తిచే అష్టావధానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ రంగాచార్యులు వహించారు. ఈ అష్టావధానం పూర్వ విద్యార్థులను, కవులను పలువురిని ఆకర్షించింది. పూర్వ విద్యార్థులచే కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అష్టావధానంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత చేకూరుతుందని అధ్యాపకులు తెలిపారు. మనతెలుగు సంస్కృతి పూర్వ విద్యార్థులలో ఉట్టి పడిందని అన్నారు. ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేక కార్యక్రమాలు కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు వివిధ ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వజ్రోత్సవాల కమిటీ అధ్యక్షులు బి.బుడ్డయ్య కార్యదర్శులు కే.మోహన్ బాబు, డాక్టర్ మల్లికార్జున్,గాడి సురేందర్,గోపాల స్వామి, కట్టా రవికుమార్,విద్యార్థులు కవులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జేవివి ఆధ్వర్యంలో సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు



**పానగల్ (మేజర్‌న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముఖీ సైన్స్‌టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రఘు లు ముఖ్య అతిథులుగా హాజరై సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి లక్ష్మణ్ నాయక్ మాట్లాడారు, సమయాన్ని వృధా చేయకుండా కష్టపడితే భవిష్యత్తులో అద్భుతాలను సృష్టించవచ్చని అన్నారు. సైన్స్ లో మనిషి ఎన్నో అపూర్వ విజయాలు సాధిస్తూ జీవితాన్ని సులభతరం చేసుకుంటున్నాడని ఆయన గుర్తు చేశారు, మండల స్థాయి చెక్కు ముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రఘు అభినందించారు. విద్యార్థులకు జమ్మాపూర్ సర్పంచ్ చెన్నమ్మ నాగరాజు సహకారంతో కొనుగోలు చేసిన పుస్తకాలను బహుమతులుగా అందజేశారు, కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 2024-25 కి సంబంధించిన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ స్వప్న కిషన్ రావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో 2024-2025 కి సంబంధించిన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయుటకు గాను గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఉప సర్పంచ్ నీలి నరసింహులు, వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పెద్దలు సాంబశివుడు, ఏల్మె సత్యన్నా, ప్రభు, సుభాష్, తిరుపతి రెడ్డి, గొల్ల గోపి, లైన్మెన్ నర్సింలు, సత్తి రెడ్డి, మహేశ్, రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్దోటం ప్రాథమిక పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం వితరణ



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట మండలంపరిధిలోని సిద్దోటం గ్రామ ప్రాథమిక పాఠశాలకు నీటి శుద్ధి యంత్రాన్ని అదే గ్రామానికి చెందిన అనీల్, రవి తమ స్వంత డబ్బులు వెచ్చించి ప్రధాన ఉపాధ్యాయులు రాములు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు రాములు మాట్లాడుతూ విద్యార్థులకు అండగా నిలిచిన యువత కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే నాణ్యమైన విద్యను అభ్యసించి రేపటి భావిభారత పౌరులుగా అవుతారని అన్నారు.

## డిజిపి చేతుల మీదుగా నగదు అవార్డు అందుకున్న ఈ మౌనిక



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర డిజిపి రవి గుప్తా చేతులమీదుగా అల్లంపూర్ పోలీస్‌స్టేషన్లోని విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ ఈ మౌనిక నగదు ప్రశంస పత్రం అందుకున్నారు. ఇటీవలే రాష్ట్రస్థాయిలో జరిగిన ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ పోటీలలో అల్లంపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే మౌనిక తృతీయ స్థానంలో గెలుపొందడం జరిగింది. ఈ పోటీలలో పోలీసులలోని విధుల పట్ల కుటుంబంలో బాధ్యత ఎలా నిర్వర్తించాలని అంశం పైన ఎస్సే రైటింగ్ పోటీలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడంతో ఈ పోటీలో పాల్గొన్న ఈ మౌనిక తన చక్కటి నైపుణ్యతతో పోటీలలో పాల్గొని మంచి గుర్తింపు పొంది పోటీలలో రాష్ట్రస్థాయిలోనే తృతీయ స్థానంలో గెలుపొందడం చాలా అభినందనీయమని అల్లంపూర్ ఎస్సై రమేష్ తోటి పోలీస్ సిబ్బంది ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలలో రాష్ట్రస్థాయిలో గెలుపొందిన మహిళా పోలీస్ ఈ మౌనికకు అల్లంపూర్ ఎస్సై చేతుల మీదుగా పదివేల చెక్కును అందజేశారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన ఆర్‌టిఓ వీరాస్వామి



**నారాయణపేట మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆటో స్టాండ్ కూరగాయల మార్కెట్ యార్డ్‌లో, రోడ్ సేఫ్టీ,ట్రాఫిక్ రూల్స్‌పై ఆటో కార్మికులకు ఆర్‌టీఓ వీరాస్వామి మేఘ గాంధీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బి.నరసింహ, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సాయి కుమార్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సాదిక్, సలీం, మాణిక్యప్ప, వెంకటప్ప, లక్ష్మణ్, వెంకటేష్, యూసుఫ్, రాము ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# మేధోమధనంతోనే విజ్ఞాన వికాసం

- ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయకుమార్
- ఉత్సాహంగా మండల స్థాయి “చెకుముకి” పోటీలు





**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్ :** బుద్ధి జీవుల మేధో మదనం వల్లే విజ్ఞానవంతమైన సమాజం వికసించి, పురోగమిస్తోందని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయకుమార్ అన్నారు. మహబూబ్నగర్లోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన చెకుముకి మండల స్థాయి సంబరాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాస్త్రవేత్తలు ఎన్నో త్యాగాలు చేసి ప్రకృతిలోని రహస్యాల్ని శోధించి సాధించారని, అదే స్ఫూర్తితో విద్యార్థులు ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, ఆ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి లావణ్య చెకుముకి ప్రశ్నాపత్రాలని విడుదల చేయగా, మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఇంగ్లీషు, తెలుగు మీడియం విద్యార్థులు.. పాఠశాలవారీ గ్రూపులుగా ఏర్పడి చెకుముకి మండల స్థాయి పరీక్షను ఉత్సాహంగా రాశారు. పరీక్షలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు, పుస్తకాలను బహుకరించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బి.అశోక్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, రమాదేవి, పరిమళ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఆహ్లాదకరంగా కొనసాగిన మీలో ఎవరు వందీశ్వరుడు

- ఉట్కూర్ మండలంకేద్రంలోని నిడుగుర్తి గ్రామం యం,పి,యూ,పి,యస్



**ఉట్కూర్ మేజర్ న్యూస్:** నిడుగుర్తి గ్రామంలోని పాఠశాలలో నిర్వహించిన వినూత్న కార్యక్రమం “ మీలో ఎవరు వందిస్వరుడు” కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా ఆలోచింపచేసేలా కొనసాగింది.నో బ్యాగ్ సందర్భంగా విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడంలో భాగంగా నిర్వహించిన మీలో ఎవరు వందిశ్వరుడు కార్యక్రమంకు విద్యార్థులను ఉమ్మడి పరీక్ష ద్వారా ఎక్కువ మార్కులు వచ్చిన 6మందిని హాట్ సీట్ కి ఎంపిక చేయడం జరిగింది. ఇందులో హాట్ సీట్ పైన కూర్చున్న విద్యార్థులకు వివిధ సబ్జెక్ట్ లకు సంబంధించిన 10 ప్రశ్నలను అడిగి సమాధానాలు రాబట్టడం జరిగింది. ఈ పోటీలో 10కి 10 సరైన జవాబులు చెప్పిన శివకుమార్ అనే విద్యార్థి 100రూపాయలు బహుమతిగా పొందడ్డం జరిగింది. దీనికి హోస్ట్ గా పద్మ టీచర్ వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను మానసిక ఒత్తిడి నుండి దూరం చేస్తూ పాఠశాల అంటే భయం పోగొట్టడానికి ప్రభుత్వం నో బ్యాగ్ డే తీసుకురావడం జరిగింది అందులో భాగంగా విద్యార్థులలో నూతన ఆలోచనలు పెంపొందించేలా వినూత్నంగా ఈ మీలో ఎవరు వందీస్వారుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని విద్యార్థులలో సృజనాత్మకత వెలికితియడనికి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ నేత మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ నేత మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ 2024 నూతన సంవత్సర వాల్ క్యాలెండర్స్ ను ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ నేతృత్వంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం లేకపోతే ఉత్పత్తి లేదని ఉత్పత్తి ఆగిపోతే అభివృద్ధి శూన్యమని అన్నారు. ఆధునిక కాలంలో దోపిడి కొత్త పుంతలు తొక్కుతూ కార్మికులకు తెలియకుండానే కష్టజీవులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న రాజకీయ ఆర్థిక సామాజిక అంశాల పట్ల నిరంతరం చైతన్యవంతమవుతూ శ్రమజీవులే పాలన దీశులుగా రాణించాలని అభిలాషించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఏఐటియూసి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్షంగా మద్దతునిచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తీవ్రమైన కృషి చేసిందని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అందించేందుకు కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృషి చేసి తగిన న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా నేత జి.రమేష్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కార్మికులు శ్రీను, నరసింహ, లింగం శెట్టి, ప్రభాకర్ రెడ్డి, నరేందర్, శ్యామ్, మోహన్, రాము, ఉదయ్, శేఖర్, కళావతి, చిన్నమ్మ, శకుంతలమ్మ, బాలేస్వరి,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు లేని చోట ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలి



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణము లోని వివిధ పార్టీల, వివిధ కార్యక్రమాలకు సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేవారు సిసి కెమెరాలు లేని చోట ఏర్పాటు చేసుకివాలని గద్వాల సిఐ శ్రీనివాస్ అన్నారు. గద్వాల పట్టణములోని ప్రధాన కుడళ్ళ లో, రోడ్ల మీద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకునే వారు అక్కడే ఉన్న పోలీస్ సిసి కెమెరాలకు అడ్డుగా ఏర్పాటు చేస్తున్నారని, శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన సిసి కెమేరాలు ఉన్న ప్రదేశంలో వాటికి ఎలాంటి ఆటంకాలు, అడ్డు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ కోరారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం అందుకున్న యువశక్తి ఫౌండేషన్ సభ్యులు



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా యువశక్తి ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శుక్రవారం యువశక్తి ఫౌండేషన్ సభ్యులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షిత కె. మూర్తి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొన్ని వేలమందికి పైగా రక్తదానాలు చేయడంతో పాటు,పేద విద్యార్థులకు చదువుకోవడానికి ఆసరాగా నిలిచిందని అన్నారు. రక్తదానం చేయడంతో వందలాది మంది రోగుల ప్రాణాలను కాపాడినట్లు వారు తెలిపారు. రాష్ట్రంలోని యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొబ్బూరు నవీన్, చైర్మన్ సాయి తేజ, ఫౌండేషన్ సభ్యులు లక్ష్మణ్ యాదవ్ గణేష్, చందు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి : ఆర్టీఓ నరేశ




**మహబూబ్నగర్‌పియు విద్యాభిభాగం మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయంలో శనివారం అకాడమిక్ బ్లాక్ లో ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా నరేష్ సంఘం ఆర్టీవో మహబూబ్నగర్ హాజరై మాట్లాడుతూ ,రోడ్డు ప్రమాదాలను అరికట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. మానవ తప్పిదాల వల్ల పెను ప్రమాదాలు జరిగి వారి కుటుంబాలకు చిన్నాభిన్నం అవుతున్నాయని ,ట్రిపుల్ రైడింగ్ చేయరాదని ,మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ మాట్లాడుతూ, ఆటోలో లెక్కకు మించి అధిక సంఖ్యలో ప్రయాణికులకు తరలించరాదని అన్నారు. ట్రాక్టర్స్ తో కేవలం వ్యవసాయ సామాగ్రి తరలించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు .రాకేష్ గౌడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎన్హెచ్ఎఐ హైవేలో ప్రమాదాలను జరిగినప్పుడు పాటించవలసిన నియమ నిబంధనల గురించి ప్రమాదాలు జరుగుతున్నాయో గణాంకాలతో సహా వివరించారు .పీజీ కళాశాల ప్రిన్సిపల్ చంద్ర కిరణ్ మాట్లాడుతూ, ప్రపంచంలో హృదయ సంబంధ వ్యాధుల తర్వాత రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువమంది చనిపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎస్ రవికుమార్, డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, గాలెన్న ,జ్ఞానేశ్వర్, డాక్టర్ శివకుమార్ సింగ్, డాక్టర్ చిన్నా దేవి, రాఘవేందర్ గౌడ్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు మండలంలోని ఎనిమిది పాఠశాలల నుంచి విద్యార్థులు పరీక్ష రాయగా గోపాల్పేట ఇంగ్లీష్ మీడియం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గిష్మ బాబూలాల్ శివ ప్రథమ స్థానం నిలువగా ఇదే పాఠశాల తెలుగు మీడియం విద్యార్థులు అంజలి రేవంత్ గిరి సాగర్ ప్రథమ స్థానం ఉత్తీర్ణత సాధించారు గెలిచిన విద్యార్థులకు హెచ్ఎం రమాకాంత్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి రాందేవ్ రెడ్డి శ్రీనివాసులు కురుమూర్తి సంధ్య సునీత ఇతర ఉపాధ్యాయులు నాగరాజు అమిత్ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు అర్జున్ జ్యోత్స్న పాల్గొన్నారు.

## మంచి నూనె గానుగ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి






**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో మండల మహిళ సమాఖ్య నిధుల నుండి మంజూరైన గ్రురు రాఘవేంద్ర మంచి నూనె గానుగ కేంద్రాన్ని శనివారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మండల మహిళా సమాఖ్యలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పి.జె బాబు జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఆనంతరం బాలికల పాఠశాలలో టిఎస్ పిఆర్టియు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### - తాసిల్దార్ వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** "ఇలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నటిఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని. నరులోనుకుంట గ్రామానికి చెందిన. గ్రామ సర్పంచ్. రామాంజనేయులు అన్నారు. మండల పరిధిలోని నర్లోన్ కుంటా గ్రామం సమీపం దగ్గర స్థానిక రేటా పెంట గుంట ఏరియా ప్రాంతంలో ఉన్న మట్టిని అక్రమంగా మండలానికి ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్లతోటి తరలిస్తున్నటువంటి వారిపైన. చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. అనంతరం స్థానిక మండల తాసిల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు. రాఘవులు రాజు నరేష్. తదితరులు పాల్గొన్నారు.

## బాధ కుటుంబానికి ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన మాసమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించాను కాంగ్రెస్ నాయకులు అందజేశారు అదేవిధంగా ఈ విషయాన్ని తెలుసుకున్న ఏఐసీసీకార్యదర్శి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి కుమారుడు ఏఐసీసీ స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య 3000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివన్న నాగేష్ యాదవ్ బాల పిరు శేఖర్ బాలయ్య వెంకటయ్య శాంతయ్య కాలిక్ యాదగిరి వెంకట్ శివ నాగరాజు కొండల కృష్ణయ్య యాదగిరి రమేష్ దేవరాజ్ యాదవ్ లక్ష్మణ్ కుమార్ తదితరున్నారు.

## ఉత్తమ సేవ పతకాలు అందజేత



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఉత్తమ సేవ పథకాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవా పతకాలు 1. జి ఆర్ సాగర్ 2. డి చంద్రయ్య, పిసి 3. వెంకటరమణ, 4. సుధాకర్, ఏఎస్ఐ 5. మల్లయ్య, ఏఎస్ఐ 6. బాలకృష్ణయ్య ,ఏఎస్ఐ 7. హరిచందర్ గౌడ్ ,ఏఎస్ఐ, 8. జె శ్రీనివాస్ గౌడ్, ఏ ఎస్ ఐ 9. టి శ్రీనివాస రెడ్డి ,ఏఎస్ఐ, 10. మోహన్ జి, ఏ ఆర్ ఎస్ ఐ, 11. కే బీరయ్య, హెడ్ కానిస్టేబుల్, 12. కే అంజయ్య ,ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్, 13. బి శ్రీనివాసులు, పోలీస్ కానిస్టేబుల్, 14. పి రాములు, ఏఎస్ఐ, 15. ఎం రాజశేఖర్ రెడ్డి, ఏఎస్ఐ, 16. బి బుచ్చయ్య, ఏఎస్ఐ, 17. కృష్ణయ్య, ఏ ఆర్ ఎస్ ఐ, 18. జె రామిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్, 19. బి మునీశ్వర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, 20. విష్ణు, ఏ ఆర్ పోలీస్ కానిస్టేబుల్ లు అందుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, పని చేసిన వారికి ఉత్తమ సేవా పతకాలతో పాటు గుర్తింపు లభిస్తుందని ఆమె తెలిపారు.

## విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు విరాళం

### - లక్ష్మణ్ నాయక్‌ను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** తనకు విద్యాబుద్ధులు నేర్పిన బడులను మరువ కుండా సేవలు అందించే వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుంది. అందుకోసం ఎంతోమంది విద్యార్థులు తాము చిన్నప్పుడు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలపరిధిలోని బీబీనగర్ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్న రాజాపూర్ మండల కేంద్రంలో నివాసం ఉంటున్న ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి లక్ష్మణ్ నాయక్ పాఠశాల అభివృద్ధి కోసమై తన తల్లిదండ్రులు లచ్చి, లాల్య నాయక్, మరియు సతీమణి శాంతితో కలిసి 20వేల రూపాయలు చెక్కు రూపంలో విరాళం అందజేశారు. గ్రామ సర్పంచ్ గోవిందు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ 1997 సంవత్సరంలో విద్యనభ్యసించిన లక్ష్మణ్ నాయక్ పాఠశాల అభివృద్ధి కోసమై సహాయం చేసేందుకు ముందుకు రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అనంతరం లక్ష్మణ్ నాయక్ దంపతులను పాఠశాల ఉపాధ్యాయు లు గ్రామ సర్పంచ్ గోవిందు నాయక్ ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులు బాల్యం నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

### - పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** బాల్యం నుంచే విద్యార్థిని విద్యార్థులు పలు క్రీడలపై మక్కువ పెంచుకొని క్రీడల్లో రాణించాలని రాజపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి చెకుముఖీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ పరీక్షలో మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల రాజపూర్, కాస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తిర్మలపూర్ పాఠశాల, శ్రీ ప్రతిభ విద్యానికేతన్ విద్యార్థులు పాల్గొన్నట్టు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో మొదటి స్థానంలో ఆంగ్ల మీడియం నుంచి కాస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నిలవగా, రెండో స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజపూర్ నిలిచిందన్నారు. అదే విధంగా తెలుగు మీడియం నుంచి మొదటి స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజపూర్ నిలవగా, రెండో స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిర్మలపూర్ నిలిచిందని తెలిపారు. ఈ పరీక్షలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఫిబ్రవరి 3వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఉమ్మడి మండలాల జేవివి ఇంచార్జ్ శ్యాంసుందర్ వారికి బహుమతులు అందజేశారు. పలు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, మురళీకృష్ణ, కేజీబీవీ అరుణ, శ్రీధర్, వెంకటేష్, సతీష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలను దర్శించుకున్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ





**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. వీరితోపాటు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి ఎమ్మెల్యే విజయుడు ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సరిత మాజీ ఎమ్మెల్యే ఉండడంతో అంతకు ముందు వీరికి ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఆలయ అర్చకులు పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆల యంలో మంత్రి దామోదర రాజా నరసింహ స్వామివారి ఆలయంలో అభిషేకం అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయంలో అర్చకులు ఆలయ చైర్మన్ చిన్నకృష్ణయ్య మంత్రి దామోదర రాజనర్సింహ కు జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేలకు శాలువా కప్పి సన్మానించారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహ విలేకరులతో మాట్లాడుతూ గతంలో టీఆర్ఎస్ ముఖ్య మంత్రి కేసీఆర్ జోగులాంబ అమ్మ వారికి 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తానని దొంగ హామీలు ఇచ్చి అమ్మవారికి ఒక రూపాయి కేటాయించకుండా మోసం చేశాడని అన్నారు. జోగులాంబ అమ్మవారికి మోసం చేయడమే కాకుండా రాష్ట్రంలోని ప్రజలందరికీ మాయ మాటలు చెప్పి మోసం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రజల అండదండలతో రేవంత్ రెడ్డి కృషితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందని వాటిని తూచా తప్పకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ కోనేరు ఉపసర్పంచ్ నరసింహ తనగల సీతారాం రెడ్డి మహేష్ గౌడ్ రవి ప్రకాష్ మండల అధ్యక్షుడు అడ్డాకుల రాము రామకృష్ణ ఈశ్వరయ్య డోలు బాబు మహమ్మద్ షేక్ మైనార్టీ మండల అధ్యక్షుడు షాలు తదితరులు పాల్గొన్నారు.



## నో బ్యాక్ డే కార్యక్రమం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ అధ్యక్షతన నో బ్యాక్ డే కార్యక్రమంలో భాగంగా నో బ్యాక్ డే అనేదానికన్నా సుజనాత్మకత దినోత్సవం అనడంలో అతిశయోక్తి కాదేమో అని సుమన్ మహారాజ్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు వారి యొక్క ఆలోచనలు తెలివితేటలు పెంపొందించుకోవడంలో ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, దత్త ప్రసాద్, అనిల్ కుమార్, ఎల్లప్ప, రామచంద్రయ్య, సోమనాథ్, ఫాతిమా, కే సునీత ,శ్యాం ప్రసాద్, రవికుమార్ ,స్వామి, రమాదేవి, అంజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు తీలేరు ప్రధానోపాధ్యాయురాలకు ప్రశంస పత్రం



**మరికల్ మేజర్‌న్యూస్:** విద్యార్థుల జీవితాలను బాగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. వెలుగుతున్న కొవ్వతి తాను కరిగిపోతూ పది మందికి వెలుగు నింపుతుంది. అలాగే ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తన జ్ఞానాన్ని ధారపోస్తారు. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మరికల్ మండలం తీలేరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించినందుకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదగా ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతుంటారని, వారి బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తూ విద్యార్థులను ఉన్నత స్థానంలో చూడే విధంగా నేను, తమ పాఠశాల ఉపాధ్యాయులు నిరంతరం కష్టపడుతున్నామని తెలిపారు. ఉత్తమ సేవా ప్రశంస పత్రం పొందినందుకు గర్వపడుతున్నానని తెలిపారు.

## తాత్కాలిక ఆధార్ సెంటర్లు ఏర్పాటు ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి : తహసీల్దార్ సునీత

**మరికల్ మేజర్ న్యూస్ :** మరికల్ మండలం కేంద్రంలో శాశ్వత ఆధార్ సెంటర్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు ఉన్న ప్రజలకు ఆధార్ సెంటర్లు లేకపోవడం వల్ల మండల కేంద్రంలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇందుకుగాను అఖిలపక్ష పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు ఇచ్చారు. అందుకుగాను ప్రభుత్వం స్పందించి మరికల్ పట్టణంలో తాత్కాలికంగా ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ సునీత తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు ఏమైనా ఉన్నచో, నూతన ఆధార్ కార్డులు చేసుకోవడానికి అవకాశం ఉన్నదని అన్నారు. పట్టణంలోని పాత గ్రామపంచాయతీ దగ్గర తాత్కాలిక ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి ఆధార్ సెంటర్లు 15 రోజులపాటు ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ సెంటర్ల సమయపాలన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

## ఆపదలో ఉన్న వారిని అండగా ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డి ఉంటారు - గున్నాల నీలకంఠ

**నవాబుపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన టంకసాని బాలరాజ్ కాలికి వేరికోస్ వీన్ ఆపరేషన్ కొరకు అవసరమైన డబ్బుల కోసం మండల కేంద్రానికి చెందిన గున్నాల నీలకంఠ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ని కలిసి బాధిత కుటుంబానికి చెందిన సమస్యలను పరిష్కరించాలని కోరారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాదిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 1,00,000 (లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన కాపీని బాలరాజ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బంక వెంకటయ్య, ముష్టి శ్రీనివాసులు, కొల్లి నర్సిములు, చిర్ప సత్యనారాయణ, మరికంటి నర్సిములు మరియు గున్నాల నీలకంఠం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఇందుకుగాను ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి,దుశ్యంత్ రెడ్డి కి ఆ కుటుంబ సభ్యులు కాంగ్రెసు పార్టీ నాయకులు రెడ్డిప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు.



## పదిలో ఉత్తీర్ణత సాధించిన కన్నడ విద్యార్థులకు సత్కారం




**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు,కన్నడ మాద్యమ 2021-22 సంవత్సరంలో పదిలో ఉత్తీర్ణత సాధించిన కన్నడ విద్యార్థులకు కర్ణాటక ప్రభుత్వం సత్కరించింది. శనివారం హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణ మండలంలోని చేగుంట గ్రామానికి చెందిన భావన,హిందుపూర్ నందిని,తంగిడిగి శృతి, గుర్జాల్ కావేరి, ముడుమాల్ భారత్ లకు కన్నడ అభివృద్ధి ప్రాధికార బెంగళూరు వారు (కర్ణాటక ప్రభుత్వం) కన్నడ మాద్యమ పురస్కారంతో విద్యార్థులకు సత్కరించి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మంచి మార్కులతో పై చదువులు చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, నిజాముద్దీన్, కన్నడ సంఘం అమర్ దీక్షిత్, ఉపాధ్యాయుల బృందం తదితరులు కన్నడ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్టిసి ఎండి శ్రీ సజ్జనార్,బిచ్మండ్ శివచార్య, కన్నడ విభాగ డాక్టర్ లింగప్ప గోనాల్, డాక్టర్ సంతోష్, కన్నడ అభివృద్ధి ప్రాధికార కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతను సన్మానించినా గవర్నర్ తమిళసై



**నారాయణపేట మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్ల దామరగిద్ద వాసి అయిన దాసరి కొండప్పకు బుర్ర వీణ లో కళా లో ప్రావీణ్యంతో జాతీయ స్థాయి పద్మ శ్రీ అవార్డు ఎంపిక అయ్యారు ఆవార్డు గ్రహీత ను హైదరాబాద్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సన్మంచినారు.

## జాతీయ జెండాపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అంగన్వాడీ టీచర్‌కు మెమో జారీ

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా దేపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ హేమలత జాతీయ జెండాపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు అంగన్వాడీ టీచర్ హేమలతకు మెమోజారీ చేసినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజరాజేశ్వరీ మీడియాకు సమాచారం అందించారు.సంబందించిన అధికారులు జాతీయ జెండాకు అవమానం కలిగిస్తే కఠిన చర్యలుఉంటాయని తెలిపారు.

## హెూంమంత్రి అమిత్ షా పాలమూరు పర్యటన వాయిదా

**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మహబూబ్నగర్ నేటి పర్యటన అత్యవసర పనులవల్లే పర్యటన వాయిదా పడిందని బిజెపి నాయకులు శాంతి కుమార్ శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. అత్యవసర కార్యక్రమాల్లో అమిత్ పాల్గొనాల్సి ఉన్నందున పాలమూరు లో నేటి మధ్యాహ్నం నిర్వహించాల్సిన పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం వాయిదా వేస్తున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. తదుపరి సమావేశ వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

## నూతన డిఐఈఓగా డా శ్రీధర్ సుమన్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సన్మానించిన ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో గల ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నూతన డిఐఈఓగా విధులు స్వీకరించిన సందర్భంగా డిఐఈఓ డా శ్రీధర్ సుమన్ ను ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య బృందం శనివారం ఘనంగా సన్మానించారు. డిఐఈఓ మాట్లాడుతూ, విద్యారంగంలో మహబూబ్నగర్ జిల్లాను ఉన్నత స్థానంలోకి తీసుకురావాలని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి మోటివేషన్ క్లాసెస్ మరియు కెరియర్ గైడెన్స్ క్లాసెస్ నిర్వహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు యాజమాన్యాలు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు విజేత వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి జగన్, ఉపాధ్యక్షులు సురేష్ ,జహీర్ అక్తర్ పలు ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

## పది ఇంటర్నల్ మార్కులను 29 వరకు అంతర్జాలంలో పొందుపర్చాలి

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలలో 2023 -24వ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క ఇంటర్నల్ మార్కులను ఆన్లైన్లో ఈ నెల 29వ తారీకు వరకు వెబ్సైట్లో నిక్షిప్తం చేయాలని శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు .ఆన్లైన్లో అప్లోడ్ చేసిన ప్రక్రియను మండల విద్యాధికారులు పరిశీలించాలన్నారు. ప్రక్రియ 29 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అప్లోడ్ చేసిన మార్కుల జాబితాను మండల విద్యాశాఖాధికారిచే పరిశీలింప చేసి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఫిబ్రవరి 1న సమర్పించాలని డిఈఓ తెలిపారు.

# పార్టీకి కార్యకర్తలే వెన్నెముక

### - నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ







**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభంజనం సృష్టించడం ఖాయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అన్నారు రాబోయే కాలంలో ప్రజలకు ఖచ్చితమైన పాలనను అందిస్తామన్నారు. అదేవిధంగా 6 గ్యారంటీలో రెండు గ్యారెంటీలను అమలు పరచామని త్వరలోనే మిగిలిన నాలుగు గారెంటీలను తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తామని తెలిపారు ఈ కార్యక్రమం సందర్భంగా ఎర్రవల్లి మండల సాధన సమితి సభ్యులు రావుల చౌరస్తాలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రికి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందించారు. బి ఆర్ఎస్ తో ప్రజలు 9:30 సంవత్సరాలు స్వేచ్ఛ పోయిందన్నారు అరాచకాలు చూసామన్నారు. ఇప్పుడు వచ్చే పార్లమెంట్ సీట్లలో ప్రజలు భారీ మెజార్టీతో కాంగ్రెస్ ని గెలిపించాలని అన్నారు ప్రజాస్వామ్య పాలనను కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న అన్నారు ఇల్లు ఇండ్ల స్థలాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఇస్తుందని అన్నారు బి ఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని నాలుగుసార్లు పేపర్ లీక్ అవడం బిఆర్ఎస్ కే చెందుతుందన్నారు రైతులకు రైట్ కెనాల్ నుంచి త్వరలోనే నిరందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్. అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్. మాజీ మంత్రి చిన్నారెడ్డి. జడ్పీ చైర్ పర్సన్ సరిత ఆర్డీవో చంద్రకళ. ఎమ్మార్వో నందిని. అధికారులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసుల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పోలీస్‌స్టేషన్లో నమోదయ్యే కేసుల్లో అధికారులు పకడ్బందీగా పారదర్శకంగా విచారణ చేపట్టి నిందితునికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్ కేసు లేకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఆమె నేర సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ దొంగతనాలను నివారించేందుకు సీసీ కెమెరాలపై గ్రామాలలో విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని, పోలీస్‌ద్వారా జాతీయ రహదారిపై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇటీవలే సైబర్ నేరాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని వాటి బారిన పడి మోసపోయిన బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే కేసు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల బారిన పడి మోసపోకుండా విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, డీజీపీ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో జిల్లా ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరోను ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదట జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్ బంకులు, దాబాల్లో పనిచేసే వారికి యువతకు గ్రామస్తులకు చికిత్స సిపిఆర్ పై అవగాహన కలిగించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, డి.ఎస్.పి ఆనంద రెడ్డి, సీఐ రత్నం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, డిసిఆర్‌పిఎస్ఐ సంతోష్, మండలాల ఎస్సైలు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండన్నకు ఎపీ జె ఆర్థిక సహాయం

### - బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు ఏపీ మిథున్ రెడ్డి



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** పద్మశ్రీ అవార్డు గ్రహీత కొండన్నను శనివారం ఎ పి జితేందర్ రెడ్డి నివాసానికి ఆహ్వానించి అభినందించారు. వారికి 25000 ఆర్థిక సహాయం చేశారు. వారికి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి మరియు కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య, బిజెపి నాయకులు కృష్ణ వర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, హరికృష్ణ, అరవింద్ బిజెపి నాయకులు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డు ల్లో తెలంగాణా రాష్ట్రం నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన దాసరి కొండన్నను ఈ అదృష్టం వరించింది. అంతరించి పోతున్న దాసరిల కుల వృత్తినే నమ్ముకుని ఇప్పటికి బతుకు సాగిస్తున్న కుటుంబాన్ని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డుకు ఆ కుటుంబాన్ని ఎంపిక చేయడంతో ఈరోజు ఏపీ జితేందర్ రెడ్డి నివాసంలో కొండన్న కుటుంబాన్ని సన్మానించారు. జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ అంతరించి పోతున్నకళను గుర్తించి మాప్రాంతానికి చెందిన వ్యక్తి కి ఈ అవార్డు రావడమనేది చాలా అదృష్టం ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల తరపున నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండల సర్పంచులు, ఉప సర్పంచ్‌లను సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండలానికి చెందిన బి.అర్. యస్ సర్పంచులు, ఉపసర్పంచులకు పదవీ కాలం ముగుస్తున్నందునా గత తెలంగాణ బి.అర్. యస్ ప్రభుత్వంతో కలిసి వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ జిల్లా కేంద్రంలో శనివారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సన్మానం చేశారు,వారిలో రేవల్లి మండల సర్పంచ్‌లు గౌతమి, లక్ష్మి, తిరుపతమ్మ, పార్వతమ్మ, రమేష్,సునీల్,నరేందర్ రెడ్డి,జగదీశ్, గౌర్య నాయక్,లతో పాటు ఆయా గ్రామాల ఉప సర్పంచ్‌లు ఉన్నారు, రావుల చంద్రశేఖర్ రెడ్డి, మండల ఎంపీపీ సేనాపతి,నాగపూర్ ఎంపిటిసి శ్రీశైలం,మండలం లోని పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.